# పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం

• ప్రజలకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపు

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 9 : ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత పాటించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానకాలంలో సీజనల్ వ్యా ధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించి, డ్రైనేజీల్లో నీరు నిల్వకుండా చూడాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. పచ్చదనం పెంపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ 17వ వార్డులోని ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం డ్రై డేలో భాగంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ నీటిపారుదల శాఖ అధికారి, ప్రత్యేక అధికారి రేవతి, కమిషన్ రాజేంద్రకుమార్, వైస్ చైర్మన్ బండారెడ్డి మల్లేశ్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

**పచ్చదనం-పరిశుభ్రత అందరి బాధ్యత**

శామీర్‌పేట : పచ్చదనం-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మూడుచింతలపల్లి మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో నీరజ, తూంకుంట మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి వాణి అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం పలు కాలనీలు, వార్డుల్లో మొక్కలు నాటి మాట్లాడారు. అదేవిధంగా అలియాబాద్, మజీద్‌పూర్ గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకట గోపాల్, మేనేజర్ శ్రావణ్‌కుమార్, డీఈ సునీత, ఎంపీడీవో వత్సలాదేవి, ఎంపీవో మంగతాయారు, కౌన్సిలర్లు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో మొక్కలు నాటి, నీరు పోస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

## మెగా ప్లాంటేషన్‌లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి ఐటీఐ కళాశాల ఆవరణలో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా పాల్గొని కౌన్సిలర్లు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చీర్ల రమేశ్, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు,ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ హనుమాన్‌నాయక్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో పారిశుధ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.



మేడ్చల్ మున్సిపాలిటీ ఐటీఐ కళాశాల ఆవరణలో మొక్క నాటి, మట్టి పోస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, కౌన్సిలర్లు

**గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..**

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రకృతి వనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి,జిల్లా ప్రత్యేక అధికారి వినోద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో..**

చర్లపల్లి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిప్యూటీ కమిషనర్, కార్పొరేటర్ మొక్కలు నాటి మాట్లాడారు. సర్కిల్ వైద్యాధికారి వెంకటరమణ, పీఓ దామోదర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రధానోపాధ్యాయుడు బాపురెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో..**

జవహర్‌నగర్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మేయర్ శాంతి, కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, ఆర్వో ప్రభాకర్‌యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ వేణు, డాక్టర్ సుష్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, పాండు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ పరిధిలో..**

ఘట్‌కేసర్ : పోచారంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో సాబేర్‌అలీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్యయాదవ్ పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్మన్‌లు పావని, కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్ : డివిజన్‌లోని శేఖర్‌బస్తీ, ఇంద్రానగర్‌లో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్‌రావు అధికారులతో కలిసి పర్యటించారు. డీమార్టు వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఈలు చందన, నాగమణి, నర్సింహారెడ్డి,మేనేజర్ రవీందర్ పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లోని ఎన్‌జీఆర్ఐ ఆవరణలో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. సీఓఏ శాస్త్రి,టెక్నికల్ ఆఫీసర్ తిరుపతి, చీఫ్ సైంటిస్టు హెచ్‌వీఎస్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి పరిధిలో...**

మల్కాజిగిరి : మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో శుక్రవారం కార్పొరేటర్లు మీనాఉపేందర్‌రెడ్డి, సునీతరాముయాదవ్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, జితేంద్రనాథ్, శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి, సునీతశేఖర్ యాదవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నాలాల్లో పూడిక తీయిస్తున్నామని, పరిసరాలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ ప్రవీణ, వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రవీణ్, హార్టికల్చర్ ఆఫీసర్స్ నవీన్, భాస్కర్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మూడుచింతలపల్లి మండలంలో మొక్కలు నాటుతున్న ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈఓ నీరజ, ఎంపీడీవో వత్సలాదేవి



కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటుతున్న డీసీ ముకుంద్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి

## స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

• కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, ఆగస్టు 9 : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డితో కలిసి జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, వైద్యబృందం అత్యవసర సేవలకు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రొటోకాల్ నిబంధనలను అధికారులు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చండి



శామీర్‌పేట, ఆగస్టు 9 : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి 'ఏ' లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పండుగ బాలుముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మూడుచింతలపల్లి, శామీర్‌పేట తాసీల్దార్ కార్యాలయాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వమే తేల్చుకోవాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దానిని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి శామీర్‌పేట మండలాధ్యక్షుడు కావల శంకర్, వెంకటేశ్, రవీందర్, శ్రీనివాస్, రాంచందర్, రవికాంత్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరిస్తా..

• మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, ఆగస్టు 9: ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడ్‌మెట్ డివిజన్ సీబీఎన్ కాలనీలోని వాంబే గృహాల్లో లబ్ధిదారులకు ఇప్పటికీ కరెంటు మీటర్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు వెంటనే మీటర్లు మంజూరు చేయాలన్నారు. మచ్చబొల్లారం కౌకుర్ భరత్‌నగర్‌లోని రాజీవ్ గృహకల్ప, వాంబే గృహాలకు కరెంటు మీటర్లు, నల్లా కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. సమావే శంలో వాటర్‌వర్క్స్ జీఎం ఆశోర్, అల్వాల్ డిప్యూటీ తాసీల్దార్ అనంతలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, నాయకులు అంజయ్య, పరశురాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రమేశ్, పరమేశ్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఆగస్టు 9 : సెంట్రింగ్ కార్మికుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం భావనారుషి హౌజింగ్ సొసైటీ, పద్మశాలి టౌన్‌షిప్‌లో జరిగిన కాప్రా జోన్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సెంట్రింగ్ కార్మికులు ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బి.కనకరాజ్ గౌడ్, కార్యవర్గ కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## బీసీ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ

మేడ్చల్, ఆగస్టు 9 : బీసీ నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుషాయిగూడలోని ఎన్టీ హోల్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి నవంబరు 30 వరకు 90 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను సంస్థ కల్పిస్తుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4వేల చొప్పున మూడు నెలల పాటు ఉపకార వేతనం లభిస్తుందన్నారు. 18 నుంచి 25 ఏండ్లలోపు టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు శిక్షణకు అర్హులని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక ఎస్ఎస్‌సీ మార్కుల ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 24వరకు www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 040-24071178 నంబరులో సంప్రదించాలన్నారు.

## పీర్జాదిగూడ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం



అవిశ్వాసానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లతో కాంగ్రెస్ నాయకులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జంగయ్యయాదవ్

మేడ్చల్, ఆగస్టు 9 : పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్‌పై అవిశ్వాసం నెగ్గింది. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌కు చెందిన పీర్జాదిగూడ మేయర్ జక్కారెడ్డిని గద్దె దింపేందుకు శతవిధాలా ప్రయత్నించారు. కాంగ్రెస్ నేతలు తోటకూర జంగయ్య యాదవ్, మలిపెద్ది సుధీర్‌రెడ్డి మెజార్టీ కార్పొరేటర్లను కాంగ్రెస్ వైపు తిప్పుకోగలిగారు. శుక్రవారం ఆర్డీవో ఉపేందర్ ఆధ్వర్యంలో అవిశ్వాస సమావేశం నిర్వహించారు. మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా 21 మంది సమావేశానికి హాజరయ్యారు. వారంతా మేయర్‌పై అవిశ్వాసానికి మద్దతు తెలుపగా జక్కా వెంకట్‌రెడ్డితో పాటు మిగిలిన నలుగురు కార్పొరేటర్లు సమావేశానికి హాజరు కాలేదు. దీంతో ఆర్డీవో మేయర్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్టు ప్రకటించారు. అవిశ్వాసం నెగ్గడంపై మాజీ కాంగ్రెస్ నేతలు జంగయ్య యాదవ్, సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మద్దతుగా నిలిచిన కార్పొరేటర్లను అభినందించారు.


## ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి



మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్కులో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, ఆగస్టు 9: ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. యూత్ కాంగ్రెస్ ఫార్మేషన్ డే సందర్భంగా శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్కులో మాజీ ఎమ్మెల్యే మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, జీఎన్‌వీ సతీశ్ కుమార్, శ్రీనివాస్, చరణ్‌జీత్‌గౌడ్, సంపత్ గౌడ్, ఉమేష్‌సింగ్, వినోద్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, శోభ, ప్రభావతి, సుజాత, రాజు, సురేశ్‌సింగ్, గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.

## 'పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది'



జవహర్‌నగర్, ఆగస్టు 9: ఎమ్మార్పీఎస్ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మేడ్చేల్ జిల్లా ఎంజేఎఫ్ అధ్యక్షుడు తూటి శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దళితభవన్‌లో ఎస్సీ వర్గికరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడంతో దళిత జర్నిలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జవహర్‌నగర్ దళిత జర్నిలిస్టులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మందకృష్ణమాదిగ ఈ నెల 13న హైదరాబాద్‌కు వస్తున్నందున ఘనస్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో రామస్వామి, లాలయ్య, విష్ణు, భిక్షపతి, నరేందర్, రమేశ్, శ్రీనివాస్, మహేందర్, స్వామి, శివకుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో బీఎస్ఎన్ఎల్ సేవలు



ర్యాలీ నిర్వహిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

కాప్రా, ఆగస్టు 9 : ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ప్రజలకు అతి తక్కువ ధరలతో సేవలందిస్తోందని సంస్థ హైదరాబాద్ ఏరియా-1 ఏజీఎం ఏ.బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం ఈసీఐఎల్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాధిక చౌరస్తా, ఏఎస్ రావునగర్ మీదుగా తిరిగి ఈసీఐఎల్ వరకు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఏజీఎం బాలకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. టెలికం రంగంలో ప్రైవేటు సంస్థల కంటే సరికొత్త పరిజ్ఞానంతో బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఏజీఎం ఏఎన్‌వీప ప్రభాకర్‌రావు, ఎస్‌డీఈ శ్రీకృష్ణ, బీఎస్ఎన్ఎల్ అధికారులు

## భవన నిర్మాణ కార్మికుడి బలవన్మరణం

మేడ్చల్, ఆగస్టు 9 : భవన నిర్మాణ కార్మికుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక ఎంఆర్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న జన్నీరు మధు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. కారణాలు తెలియాల్సి ఉన్నది. ప్రాథమికంగా మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

కీసర, ఆగస్టు 9: అత్తమామలు, భర్త వేధింపులు భరించలేక గృహిణి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన నాగారంలో జరిగింది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. నాగారం కేకే గార్డెన్‌లో సప్పిడి భాస్కర్‌రెడ్డి-సుష్మారెడ్డి నివాసం ఉంటున్నారు. వీరికి మూడేండ్ల క్రితం పెండ్లి కాగా ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే భర్త భాస్కర్‌రెడ్డి, అత్త మామలు సుష్మారెడ్డిని వేధించారని, ఈ విషయమై పలుమార్లు గొడవలు జరిగాయని కుటుంబీకులు చెబుతున్నారు. ఈక్రమంలోనే శుక్రవారం సుష్మారెడ్డి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలు మేనమామ రాజిరెడ్డి కీసర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సుష్మారెడ్డి మృతికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

## యాసిడ్ తాగి మరో వ్యక్తి ..

మల్కాజిగిరి, ఆగస్టు 9: ఆర్థికంగా మోసం చేశారని మనస్తాపం చెంది యాసిడ్‌తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మరణించిన సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. మచ్చబొల్లారం మధురా ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న ఆంజనేయులు(46), ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. ఆర్థికంగా ఒకరు మోసం చేశారని మనస్తాపం చెంది 8న మధ్యాహ్నం ఇంట్లో యాసిడ్ తాగాడు. కుటుంబసభ్యులు అతడిని స్థానికంగా ఉన్న దవఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## భక్తిమార్గమే సన్మార్గం వైపు నడిపిస్తుంది

• మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



రామాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య

జవహర్‌నగర్, ఆగస్టు 9: భక్తిమార్గమే మానవుడిని సన్మార్గంవైపు నడిపిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ మార్కెట్ రోడ్డులోని రామాంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో శుక్రవారం నూతనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎంతటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, మేకలలితాయాదవ్, నవీన్‌కుమార్, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు భార్గవ్‌రామ్, ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

**ఇందిరాగనర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన**

మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి ఇందిరాగనర్‌లో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయనను ఆలయ నిర్వాహకులు సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఐలా నిధులతో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి



నిధులను డీసీ ముకుంద్‌రెడ్డికి అందజేస్తున్న ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, కమిషనర్ ప్రభాకర్

చర్లపల్లి, ఆగస్టు 9 : చర్లపల్లి పారిశ్రామిక వాడకు అనుకొని ఉన్న జీహెచ్‌ఎంసీ ప్రధాన రహదారుల నిర్మాణ పనులను చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవాడ ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, కమిషనర్ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో చర్లపల్లి పారిశ్రామికవాడ పాలకవర్గం నాయకులు డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐలా నుంచి రావాల్సిన పన్నులు కోటి 36 లక్షల నిధులను ఐలా అధికారులు డిప్యూటీ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఐలా చైర్మన్ రోషిరెడ్డి, కమిషనర్ ప్రభాకర్ మాట్లాడుతూ పారిశ్రామికవాడ పరిధిలోని హెచ్‌సీఎల్ కేబుల్స్ చౌరస్తా నుంచి చర్లపల్లి పారిశ్రామిక వాడ పరిధి, భరత్‌నగర్‌లోని పారిశ్రామిక వాడ ఫేజ్-3, పుక్కెట్‌నగర్ ఫేజ్-4, చక్రీపురం నుంచి గోల్డ్‌స్టోన్ వరకు జీహెచ్‌ఎంసీ నిధులతో రహదారుల నిర్మాణం- పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పారిశ్రామికవాడకు అనుకొని ఉన్న జీహెచ్‌ఎంసీ ప్రాంతాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేందుకు, చెత్త డంపింగ్ ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు సర్కిల్ అధికారులు చర్యలు తీసుకొవాలని వారు సూచించారు.

సకాలంలో సర్కిల్‌కు పన్నుల రూపంలో ఐలా పాలకవర్గం నాయకులు నిధులు అందజేయడంతో డిప్యూటీ కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో ఐలా సంయుక్త కార్యదర్శి హనుమాన్ ప్రసాద్‌తో పాటు సర్కిల్ అధికారులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి వేడుకలు

కీసర, ఆగస్టు 9 : నాగుల పంచమి వేడుకలను శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాము పుట్టలలో పాలు పోసి మొక్కులను తీర్చుకున్నారు. కీసరలోని మల్లికార్జునస్వామి ఆలయంలోని పుట్ట వద్ద, కీసరగుట్ట దారిలో ఉన్న పుట్టల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. చీర్యాల్‌లో కీసర మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ పుట్ట వద్ద పూజలు చేశారు.

**వెంకటాద్రినగర్ నాగదేవత ఆలయంలో**

నేరేడ్‌మెట్: గౌతంనగర్ డివిజన్ వెంకటాద్రినగర్ నాగదేవత ఆలయంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, జీఎన్‌వీ సతీశ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, ఫరీద్, సయ్యద్, మబ్బు, తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ సర్కిల్ పరిధి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో మాతా నిమిషాంబదేవి అమ్మవారు

**నిమిషాంబ దేవాలయంలో శ్రావణమాస పూజలు**

మేడ్చల్ : బోడుప్పల్‌లో శ్రీ మాతానిమిషాంబదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. అమ్మవారిని 1116 చీరలతో విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగు పంచమి కావడంతో భక్తులు అమ్మవారి దర్శన అనంతరం నాగదేవతకు క్షీరాభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ వినోద్‌కుమార్, అశోక్‌కుమార్, సంగు శ్రీనివాస్, రమేశ్, శ్రీనివాస్‌రావు, ట్రస్ట్ ధర్మకర్తలు పాల్గొన్నారు.



కీసరలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

**భక్తుల పూజలు**

మల్కాజిగిరి : నాగుల పంచమి సందర్భంగా నాగదేవత ఆలయాలలో శుక్కవారం భక్తులు పూజలు నిర్వహించారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలోని నాగ దేవత ఆలయాల్లో పుట్టల్లో పాలు పోసి పూజలు చేశారు. తమను చల్లంగ చూడాలని ప్రార్థించారు.

## ఆదివాసుల హక్కుల పరిరక్షణకు పోరాడుదాం



కుమ్రం భీమ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజన సమాఖ్య నేతలు

జవహర్‌నగర్, ఆగస్టు 9: ఆదివాసుల హక్కుల పరిరక్షణకు పోరాడుదామని మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల లత, స్వరూప పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో శుక్రవారం మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కుమ్రం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామల లత మాట్లాడుతూ ఆదివాసీల ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన మౌలిక వసతులు లేవని, పాలకులు అణిచివేత ధోరణినే అనుసరిస్తున్నారని అన్నారు. తొలి సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన గిరిజన బంధును అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్, యాదగిరి, రాజేశ్వరి, ఎల్లమ్మ, మల్లీశ్వరి, నర్సింహ, అశోక్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Mr. Kandukuri Praveen Kumar S/o. Mr. Krishna Murthy is proposing to mortgage the below mentioned property in favor of my client M/s. Godrej Finance Ltd. having its office at Banjarahills, Hyderabad in order to avail a loan facility from my client. That the said mortgagor has represented that, he had lost the original link document No. 12307/2019 dated 25.11.2019 executed in favour of Mr. K. Praveen Kumar & Mr. Kola Mahesh. Further he represents that there are no pending suits/cases or any other third party claims/disputes whatsoever in respect of the subject property. This notice is caused calling for any claims, objections whatsoever, In the event of any such claim/objection etc. they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that the Plot No.72 Southern Part, admeasuring 145.0 Sq.yards or 121.22 Sq.meters (out of 245.0 Sq.yards) in Survey No.42, situated at Medipally Village, under Peerzadiguda Municipal Corporation, Medipally Mandal, Medchal -Malkajgiri District and bounded by:- North: Plot No.72 Northern part, South: Plot No.71, East: 30' wide road, West: Plot No.75.

Sd/- **K. RAJA GOPAL REDDY** & Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29.
Ph: 040-23210728,9866313940